# సత్యవాక్కు

క్రైస్తవ మాస పత్రిక

THE WORD OF TRUTH

సత్యవాక్కు

# రేడియో శ్రీలంకద్వారా క్రీస్తు సంఘముల

## కార్యక్రమములు

| | |
|---|---|
| తెలుగు | : సత్యవాణి (The Voice of Truth)<br>ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో<br>మధ్యాహ్నం 1-45 గంటలకు. |
| త మి ళ ం | : సత్యవాజి (The Way of Truth)<br>మంగళవారం - 5-30 p.m.<br>గురువారం } - 6-45 p.m.<br>ఆదివారం } |
| మ ల యా ళ ం | : The Voice of Truth<br>మంగళ, శుక్రవారాలు 3-45 p.m. |
| క న్న డ | : The Voice of Truth<br>ఆదివారం - 1-45 p m. |
| హి ం దీ | : సత్యసుసమాచార్<br>మంగళ, గురు, శుక్రవారాలు 9-00 p.m.<br>ఆదివారం - 12-45 to 1-00 p.m. |
| ఇ ం గ్లీ షు | : The Voice of Truth<br>సోమవారం - 9-00 p.m.<br>శుక్రవారం - 7-45 p.m. |

ఈ కార్యక్రమాలను అందరు వినండి. అందరికీ విన్పించండి.

Razan Electric Press, Kakinada-1.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.O. Box 80, KAKINADA, A.P. 533 001

Editor :
J.C. CHOATE

Managing Editor :
JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంపుటి 10 నవంబరు 1989 సంచిక 4


## సంపాదకీయము

### అధికారము
### (Authority)

అదుపులో యుంచగలిగే శక్తి అధికారము. మత్తయి 8:9 లో ఒక శతాధిపతి యేసుతో ఇట్లన్నాడు : "నేనుకూడ అధికారమునకు లోబడినవాడను. నా చేతిక్రింద సైనికులున్నారు; నేను ఒకని పొమ్మంటే పోవును, ఒకని రమ్మంటే వచ్చును. నా దాసుని ఈ పని చేయుమంటే చేయును". ఇతడు అధికారముగలవాడని మనం ఇట్టే గమనించగలము. అతడు అదుపులోయుంచగలిగే శక్తి గలవాడు.

జీవ సంబంధమైన ప్రతి విషయంలోను మనం అధికారానికి లోబడాలి. అధికారానికి లోబడకపోతే ఈ లోకంలో అంతా గందరగోళమే యుంటాది. మోషే, యెహోషువాలు మరణించగానే ఇశ్రాయేలులో గజిబిజి తలెత్తింది. "ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు; ప్రతివాడును తన తన యిష్టానుసారముగ ప్రవర్తించుచు వచ్చెను" (న్యాయా 17:6). అధికారానికి లోబడని ప్రజలు! అ[illegible]

వారు అనేక అగత్యాలకు పాల్పడుచున్నారు. ఆత్మీయ విషయాల్లో కూడ మనం అధికారానికి లోబడాలి.

యూదులు యేసుప్రభువు నొకసారి ప్రశ్నించగా, ప్రభువు వారినొక ప్రశ్న వేసాడు: "యోహాను ఇచ్చిన బాప్తిస్మము ఎక్కడ నుండి కలిగినది? పరలోకమునుండి కలిగినదా? మనుష్యులనుండి కలిగినదా?" (మత్త 21:25). ఆత్మీయ విషయాల్లో మనకు తెలిసినగొన్న అధికార స్థావరాలు ఈ రెండే - పరలోకమా లేక మానవలోకమా? యూదులు యేసును అడిగిన ప్రశ్న ఈ రోజు కూడ అతి ప్రాముఖ్యమైనది: "ఏ అధికారము వలన నీవు ఈ కార్యములు చేయుచున్నావు? ఈ అధికారము ఎవడు నీకిచ్చెను?" అని వారడిగారు (మత్త 21:23).

క్రైస్తవ్యములో నేడు కనబడే గందరగోళం అంతా బైబిలు చెప్పలేని విషయాలను చేయుటవలన ఏర్పడుచున్నది. ఆత్మీయ విషయాల్లో మానవులు బైబిలును గాక మనుష్యులను వెంబడించుచున్నారు. దేవుని వాక్యాన్ని గౌరవించకపోవుట వలన క్రైస్తవ్యంలో అనేక చీలికలుద్భవించినవి. అధికారాన్ని గౌరవించడం అంటే అధికారానికి లోబడుట అని యర్థము.

ఆత్మీయ విషయాల్లో దేవుని వాక్యమైన బైబిలు మన యధికారి. బైబిలును గాక మానవకల్పిత బోధలకు, ఆచారములకు లోబడుచు అనేకులు పొరబడుచున్నారు. మానవుని కవసరమైన దంతా బైబిలులో మనకున్నది: "అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమియు బోధింపక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును" (యోహా 16:13). దేవుడు లేఖనములను పరిశుద్ధాత్మావేశము వలన మన కనుగ్రహించాడు. మనము ప్రతి సత్కార్యమునకు సిద్ధపడి

యుంచునట్లు ఆ లేఖనములు ఉపదేశించుటకు, ఖండించుటకు, తప్పు దిద్దుటకు, నీతియందు శిక్ష చేయుటకు ప్రయోజనకరమై యున్నవి (2 తిమో 3 : 16, 17).

ఇది చాల ప్రాముఖ్యమైనది; ఏలయనగా లేఖనములకు లోబడకుండా మనం దేవునితో సహవాసము కలిగియుండలేము. దేవుని యెదుట యోగ్యునిగాను సిగ్గుపడనక్కరలేని పనివానుగాను యుండాలంటే మనం లేఖనములను సరిగా విభజించాలి, ఉపదేశించాలని ఆజ్ఞాపింపబడి యున్నాము (2 తిమో 2:15). అంటే సత్యవాక్యమైన బైబిలు గ్రంథాన్ని సరిగా అర్థం చేసుకోవాలి. లేఖనములను మనం పరిశోధించుట అత్యవుసరం! మనకు బోధింపబడుచున్న సంగతులు సత్యమో కాదో తెలిసికొనుటకు లేఖనములను మనం పరిశోధించాలి (అపో. కా. 17:11). ఆత్మీయ విషయాల్లో బైబిలుయొక్క అధికారానికి మాత్రమే మనం లోబడాలి. దానిని దుర్వినియోగించేస్తే నశిస్తాము (ప్రకటన 22 : 18, 19). దానిని నిర్లక్ష్యం చేస్తే నిత్య దుఃఖం సంభవిస్తాది (హెబ్రీ 3:1-3; యాకోబు 4:17; మత్త 25:45, 46). మానవకల్పిత సిద్ధాంతాలతో దాన్ని మిళితం చేసి అంగీకరిస్తే మతద్రోహ మవుతాది (మార్కు 7 : 7; 2 థెస్స 3 : 11, 12; 2 యోహాను : 9, 10).

నిజక్రైస్తవులు దేవుని వాక్యాధికారానికి పూర్ణంగా లోబడ్తారు. వారు తమ బోధకు, ఆచారానికి వేరొక అధికారానికి లోబడరు, లోబడనవుసరం లేదు. యిది దేవుని వరమే. మనం సత్యాన్ని గ్రహించుకొని స్వతంత్రులము కాగలము (యోహాను 8:32; 17:17). క్రొత్త నిబంధన సంఘాన్ని కనిగొని దానిలో సభ్యులం కాగలము దేవునితో నిత్యము జీవించగలము (ఎఫెసీ 4:1). ప్రతివారు దేవుని వాక్యాన్ని పఠించి దానికి లోబడాలి. అంత్యదినమందు మనకు తీర్పు తీర్చునది దేవుని వాక్యమే (యోహాను 12:48). ★

# నరహత్య చేయకూడదు
## (Thou Shall Not Kill)

యెహోవా దేవుడు ఇశ్రాయేలీయుల కిచ్చిన పది యాజ్ఞలలో ఆరవ ఆజ్ఞ "నరహత్య చేయకూడదు" అని చెప్పుచున్నది (నిర్గమ 20:13). మానవుని ప్రాణము పరిశుద్ధమైనది యని ఈ ఆజ్ఞ బోధించు చున్నది. దేవుడు ఈ పది ఆజ్ఞలు ఇయ్యక ముందునుండే, మానవుడు చేయబడిన నాటి నుండే నరహత్య చేయుట పాపము. ప్రపంచమంతటా మానవుల సంఖ్య, లేక జనసాంద్రత ఎక్కువై పోవుటవలన మానవ జీవితమే విలువ లేకుండ పోయినట్లున్నది. అట్టి ఈ రోజుల్లో కూడ నరహత్య చేయరాదని దేవుడిచ్చిన ఆజ్ఞలోని విశిష్టతను మనము గమనించగలము. నరహత్య ఎందువలన పాపము? దేవుడు మానవుని తన స్వరూపమందు తన పోలిక చొప్పున చేసాడు. "దేవుడైన యెహోవా నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" (ఆది 2:7). గనుక ప్రతి మానవునిలో దేవునిదైన కొంత భాగమున్నది.

మానవుని ప్రాణము పరిశుద్ధమైనది. మానవుడు పాపముచేసి దేవుని నుండి దూరమైపోయినప్పుడు దేవుడతని కొరకు తన ఏకైక కుమారుని ఈ లోకానికి పంపించాడు. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16). "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెనని" అపొ. పౌలు వ్రాసాడు (రోమా 5 : 8). దేవుని దృష్టిలో మానవుని ఆత్మ అతని

ప్రాణము పవిత్రమైనది. మానవుడు కూడా మానవుని పవిత్రంగా ఎంచాలి. అతడు నరహత్య చేయకూడదు.

దేవుడుచేసిన సృష్టి యంతటిలోను మానవుడు ఉన్నతుడు. జంతువులను, పశువులను, జలచరాలను దేవుడు మానవుని కిచ్చాడు. గనుక వాటిని అతడు తనకు ఆహారము కొరకై చంపుకొని తినుట ఖండించబడలేదు. దేవుడు మానవునికిట్లు చెప్పాడు: "మీరు ఫలించి అభివృద్ధిపొంది భూమిని నింపుడి. మీ భయమును మీ బెదురును అడవి జంతువులన్నిటికిని ఆకాశపక్షులన్నిటికిని నేలమీద ప్రాకు ప్రతి పురుగుకును సముద్రపు చేప లన్నిటికిని కలుగును; అవి మీ చేతికి అప్పగింపబడి యున్నవి. ప్రాణముగల సమస్త చరములు మీకు ఆహారమగును; పచ్చని కూరమొక్కల నిచ్చినట్లు వాటిని మీ కిచ్చియున్నాను. అయినను మాంసమును దాని రక్తముతో మీరు తినకూడదు; రక్తమే దాని ప్రాణము. మరియు మీకు ప్రాణమైన మీ రక్తమును గూర్చి విచారణ చేయుదును. ప్రతి నరుని రక్తమును గూర్చి వాని సహోదరుని విచారణ చేయుదును. నరుని రక్తమును చిందించు వాని రక్తము నరుని వలననే చిందింపబడును; ఏలయనగా దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను" (ఆది 9:1-6).

నరహత్య చేసినవానికి మరణశిక్ష తప్పదు. నరుని రక్తమును చిందించువాని రక్తము నరుని వలననే చిందింపబడును అని దేవుని వాక్యము చెప్పుచున్నది. "నరుని చావగొట్టిన వానికి నిశ్చయముగా మరణశిక్ష విధింపబడవలెను" అని నిర్గమ 21:12 చెప్పుచున్నది.

క్రైస్తవులు అధికారులకు లోబడి ప్రభుత్వ చట్టమునకు విధేయులై యుండాలని క్రొత్త నిబంధన బోధించుచున్నది. "ప్రతివాడును పై అధికారులకు లోబడి యుండవలెను. ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికార

ములు దేవునివలననే నియమింపబడి యున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు. ఎదిరించు వారు తమ మీదికి తామే శిక్ష తెచ్చుకొందురు. ప్రభుత్వము చేయు వారు చెడ్డకార్యములకేగాని మంచి కార్యములకు భయంకరులు కారు. నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు; వారికి భయ పడక ఉండగోరితివా, మేలు చేయుము. అప్పుడు వారిచేత మెప్పు పొందుదువు. నీవు చెడ్డది చేసినయెడల భయపడుము, వారు ఊరకయే ఖడ్గము ధరింపరు; కీడు చేయువానిమీద ఆగ్రహము చూపుటకై వారు ప్రతీకారము చేయు దేవుని పరిచారకులు. కాబట్టి ఆగ్రహ భయమును బట్టికాక మనస్సాక్షిని బట్టియు లోబడియుండుట అవ శ్యము" (రోమా 13:1-5).

"మీలో ఎవడును నరహంతకుడుగా గాని, దొంగగాగాని, దుర్మార్గుడుగాగాని పరుల జోలికి పోవువాడుగా గాని బాధ అనుభ వింప తగదు" అని అపొ. పేతురు క్రైస్తవులను హెచ్చరించాడు. "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గుపడక, ఆ పేరునుబట్టియే దేవుని మహిమపరచవలెను" (1 పేతురు 4:15, 16). క్రీస్తు నామమును ధరించినవారు దేవుని చట్టమును, ప్రభుత్వ చట్టమును ఉల్లంఘించరాదు. వారు దుష్కార్యములు చేసి బాధ అనుభవింపతగదు. వారిలో ఎవడును నరహంతకుడు, దొంగ దుర్మార్గుడు కాకూడదని క్రొత్త నిబంధన హెచ్చరించుచున్నది.

నరహత్య చేయరాదు అని దేవుడు ఇశ్రాయేలీయులను ఆజ్ఞా పించాడు. పది ఆజ్ఞలకు పూర్వమే, నరహత్య పాపమని మనం ఇంతకు ముందొకసారి చెప్పుకొన్నాము. ఆలోచించి, కుట్రపన్ని పగబట్టి చేయు హత్యలను దేవుడు నిశితంగా ఖండించాడు. హేబెలును తన అన్నయైన కయీను హత్యచేయుట మనము ఆదికాండము నాలుగవ అధ్యాయములో చూస్తాము. కయీను హేబెలులు ఇద్దరు దేవుని

ఆరాధించారు. "యెహోవా హేబెలును అర్పణను లక్ష్యపెట్టెను; కయీనును అతని అర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి తన ముఖము చిన్నబుచ్చుకొనెను. కయీను తన తమ్ముడైన హేబెలుతో మాటలాడెను, వారు పొలములో ఉన్న నాడు కయీను తన తమ్ముడైన హేబెలు మీదపడి అతని చంపెను... అందుకు దేవుడు నీ తమ్ముని రక్తమును నీ చేతిలోనుండి పుచ్చుకొనుటకు నోరు తెరచిన ఈ నేలమీద ఉండకుండ నీవు శపింపబడినవాడవని" దేవుడతని శపించాడు (ఆది 4:3-15).

"మనము కయీనువంటివారమై యుండరాదు. వాడు దుష్టుని సంబంధియై తన సహోదరుని చంపెను; వాడతనిని ఎందుకు చంపెను? తన క్రియలు చెడ్డవియు తన సహోదరుని క్రియలు నీతిగలవియునై యుండెను గనుకనే గదా?" యని క్రొత్త నిబంధన బోధించుచున్నది (1 యోహాను 3:12).

నరహత్యను గూర్చి యేసుప్రభువు ఇంకా లోతైన భావము గల్ల బోధ చేసారు. ఆయన యిట్లు బోధించాడు: "నరహత్య చేయవద్దు, నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని పూర్వికులతో చెప్పబడినమాట మీరు విన్నారుగదా, నేను మీతో చెప్పునదేమనగా తన సహోదరునిమీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును; ద్రోహీ అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును" (మత్తయి 5:21-22).

నరహత్యవలె ఆత్మహత్యకూడ నిషేధించబడినది. దేవుని యందును తమయందును విశ్వాసము కోల్పోయినవారు ఆత్మహత్యకు పాల్పడతారు. అది ప్రకృతి విరుద్ధము.

మనము మన ప్రాణమునేగాక ఆత్మను రక్షించుకోవాలని యేసుప్రభువు బోధించాడు (మత్తయి 10:28). యేసుప్రభువును నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింప బడును (మార్కు 16:16).

దేవత్వములో ఒక్కరా లేక ముగ్గురా, ★

## దేవుడు, క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ

(గత సంచిక తరువాయి)

మానవ మేధస్సును అధిగమించినట్టియు, వాఙ్మయమంతటి లోను అతి ప్రాముఖ్యమైనట్టియు వాక్యము బైబిలులో ప్రారంభ వాక్యము: "ఆదియందు దేవుడు" అనునది. దేవుడు ఒక వ్యక్తి, పర లోకము మరియు విశ్వము అందున్నవాటిని సృష్టించి వాటి పునాది వేసినవాడు. ఆయన సృష్టింపబడిన వాడుకాదు. ఆయన ఉన్నవాడు. అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు. ఆయనకు ఆది అంతమునులేదు. నిత్యము ఉండే సర్వశక్తిమంతుడు. దేవుడెవరు? గ్రంథము యొక్క ఆరంభంలో దేవుడెవరో, ఆయన లక్షణాలేమిటో, ఆయన ఉన్నాడని నిరూపించుటకు ఆయన వివరాలను లేఖకుడు ఎందుకు వ్రాయలేదని కొందరు ఆశ్చర్యపడవచ్చును. దేవుడున్నాడని నిరూపించుటకు బైబిలు ప్రయత్నించలేదనునది సత్యము. కాని అందు బయలు పరచబడిన విషయాల్లో దేవుని ఉనికిని గూర్చి గొప్ప ఋజువులున్నాయి. బైబిలు దేవుని, ఆయన లక్షణాలను, ఆయన పనిని, ఆయన చిత్తమును మరియు ఫలితాన్ని గూర్చి మానవునికి బయలు పరచుచున్నది. దేవుడెవరో ఆయన ఏమయ్యుండెనో బైబిలు బయలుపరచెను. మానవుని యెడల దేవుని బయలుపాటు ఏమిటో తెలిసికొనుటకు మనము బైబిలు నొద్దకు వెళ్ళవలెను.

బైబిలుకు బయటనున్న కొన్ని సిద్ధాంతాల కారణంగా దేవుని యందలి విశ్వాస విషయంలో పొరబడుచున్నారు. "మనుష్యులు పో

శుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి" (2 పేతురు 1:21). బైబిలు మానవునికి ఆత్మావేశము వలన వ్రాయబడిన బయలుపాటు. దైవావేశము వలన వ్రాసిన ఈ బయలుపాటుద్వారా తప్ప మరేవిధంగాను దేవునిగూర్చిన నిజమైన జ్ఞానాన్ని, దేవునియందలి విశ్వాసాన్ని మానవుడు కలిగి యుండలేదు. "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను (యోహా 4:24) అనునది లేఖనముల సారాంశము.

దేవుడు పదార్థము కాదు. దేవుడు ఆత్మ. మానవునికి కూడ ఆత్మ కలదు. అన్నిటిలో ఉన్నతమైన ఆత్మ దేవునిది. "సమస్త శరీరాత్మలకు దేవుడవైన దేవా..." (సంఖ్యా 16:22). మోషే అహరోనులు దేవునిని యిట్లు పిలిచిరి. హెబ్రీయులకు లేఖకుడు యిట్లు వ్రాసెను: "ఆత్మలకు తండ్రియైన వానికి మరి యెక్కువగా లోబడి బ్రతుకవలెనుగదా!" (హెబ్రీ 12:9).

మానవుడు దేవుని పోలికగా సృజింపబడెను. శరీరము దేవుని పోలికగా చేయబడలేదు. ఈ పోలిక మనస్సాక్షి నిమిత్తమైన, ఆత్మీయమైన, నీతియుక్తమైన, మానసికమైన దేవుని పోలిక. భౌతికమైన పోలికైతే అది భూసంబంధమైనదే గాని పరలోకసంబంధమైనది కాదు. దేవుడు సృష్టించిన మానవుని పోలిక భౌతిక సంబంధమైనది కాదు. నన్ను చూచినవాడు తండ్రిని చూచినట్లే అని యేసు చెప్పెను. ఇది బాహ్యరూపాన్ని గూర్చి చెప్పబడినదికాదు. ఆయన శరీరముతో ప్రత్యక్షంకాక మునుపు దేవునితోనున్న స్థితి (Form) భౌతిక సంబంధమైనదికాదు. ఆయన మానవ శరీరాకారముతో భూమికి వచ్చెను. దేవుడు భౌతిక సంబంధమైన వాడు కాదు. "దేవుడు ఆత్మ". ఆత్మకు "యెముకలును మాంసమును ఉండవు" (యోహా 4 : 24, లూకా 24:39).

దేవుడు ప్రేమయై యున్నాడు. "మనయెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగిన వారమై దానిని నమ్ముకొనియున్నాము. దేవుడు ప్రేమా స్వరూపియై యున్నాడు. ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు. దేవుడు వానియందు నిలిచియున్నాడు" (1 యోహా 4:16). దేవుడు ప్రేమకు ప్రతి రూపముగాను, దయ, సత్యము, నీతియై యున్నాడు. పాత నిబంధనలోను, క్రొత్త నిబంధనలోను దయగల దేవుడని చెప్పబడింది (నిర్గ 34:6-7, కీర్త 62:12 2 కొరింథీ 1:3, యాకో 5:11, ఎఫె 2:4, 1 తిమో 1:13, 16). దేవుడు ప్రేమ, దయ కలిగి యున్నాడు. ఆయన న్యాయవంతుడైన దేవుడు. సృష్టియంతటి యెడల ఆయన దయ కలిగియున్నాడు. అయినప్పటికి భక్తిహీనుల మీదను, తిరుగబడువారి మీదను ఆయన కోపము రగులును. దేవుని చట్టము దేవుని ప్రేమను గూర్చి, మానవునికి ఆయన యిచ్చిన పాపక్షమాపణను గూర్చి, చట్టవ్యతిరేకుల నాశనమునుగూర్చి తెలియ జేయుచున్నది.

దేవుడు సర్వశక్తిమంతుడు, సర్వాంతర్యామి. "యెహోవా స్వరము బలమైనది" (కీర్త 29 : 4) అని దావీదు చెప్పెను. "ఆయన తన బలముచేత భూమిని సృష్టించెను. తన జ్ఞానముచేత ప్రపంచమును స్థాపించెను. తన ప్రజ్ఞ చేత ఆకాశమును విశాలపరచెను" (యిర్మీయా 51:15). "నేను సమీపమునుండు దేవుడను మాత్రమేనా? దూరమున నుండు దేవుడను కానా? యెహోవా సెలవిచ్చిన మాట ఏదనగా - నాకు కనబడకుండ రహస్య స్థలములలో దాగగలవాడెవడైన కలడా?" (యిర్మీయా 23 : 23-24) అని యెహోవా సెలవిచ్చిన మాటలో ఆయన సర్వాంతర్యామి అని తెలియుచున్నది. "నేను భూమ్యాకాశముల యందంతట ఉన్నవాడను కానా యిదే యెహోవా వాక్కు" (1 తిమో 1:17 చదవండి).

క్రీస్తు దేవుని కుమారుడు. సృష్టికి పూర్వము ఆయన దేవునితో

నుండెను. ఆయన దేవుని స్వరూపమై యుండెను. కాని మానవ రూపముగా కాదు. ఆయన భూమిమీదకు వచ్చినపుడు మానవ రూపము కలిగియుండెను (యోహా 1:1, 14; 1 తిమో 3:16 ఫిలిప్పీ 2:6-11). ఆయన కుమారుడైన దేవుడు.

క్రీస్తు అందరికి జీవమును దయచేయువాడు. ఎందుకనగా ఆయనలో జీవముండెను. సువార్త ద్వారా క్రీస్తులో జీవమునుగూర్చిన ప్రయోజనములో మానవుడు ఆనందించాలి (యోహా 1 : 3, 4). క్రీస్తు తనంతట తానే జీవముగలవాడై నందున జీవము కావాలంటే మానవుడు క్రీస్తుయొద్దకు తప్పనిసరిగ రావలెను (యోహా 5:24, 40). ఆయన జీవము గనుక ఆయన జీవమును తీసుకొనివచ్చి సువార్త ద్వారా మరణమును నిరర్థకముచేసి జీవమును వెలుగులోనికి తెచ్చెను (2 తిమో 1:10; యోహా 5 : 28-29).

పరిశుద్ధాత్ముడు ఒక వ్యక్తి. ఆయన దేవుడై యుండి జ్ఞానియై యుండి మాటలాడువాడు. పరిశుద్ధాత్మకు శరీరము లేదు (లూకా 24:39). వ్యక్తిత్వానికి, పదార్థానికి వ్యత్యాసం ఉన్నది. పదార్థములో వ్యక్తిత్వము భాగము కాదు. పదార్థమునకు వ్యక్తిత్వము లేకపోవచ్చును. అప్పుడవి మృతదేహాలు! "ఆత్మలేని శరీరము మృతమైనది". ఆత్మమాత్రమే వ్యక్తిత్వమునకు ఋజువు.

ప్రపంచము సృష్టింపబడినపుడు దేవునితోను క్రీస్తుతోను పరిశుద్ధాత్ముడు పరలోకములో ఉండెను. ఆయన తండ్రితోను, కుమారునితోను కలిసి చేయు పని నేటి వరకు కొనసాగుచున్నది. మానవుని దేవుని యొద్దకు నడిపించే మార్గములో వాక్యముద్వారా పరిశుద్ధాత్ముడు నడిపించుచున్నాడు.

పరిశుద్ధాత్ముడు బోధించును (యోహా 14:26), ఒప్పుకొనజేయును (యోహా 16:8), మాటలాడును (యోహా 16:31 1 తిమో

4:1). పరిశుద్ధాత్మ నడిపించును (యోహా 16:8). ఆయన దుఃఖించును (ఎఫె 4:30). ఆయన తిరస్కరించబడును.

కాబట్టి తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తును, పరిశుద్ధాత్మను గూర్చి తెలిసికొని, సంపూర్ణముగ విధేయులమై యుందాం.

(The Godhead — One or Three?)

— వి. యి. హోవర్డ

[ సమాప్తం ]

---

## నీ జీవితంలో ఆఖరి రోజు

## (The Last Day of Your Life)

తన అంతము సమీపించి యున్నదని ఎరిగి, యెహోషువ ఇశ్రాయేలీయుల నుద్దేశించి కొన్ని సంగతులు వారికి చెప్పాడు. "ఇదిగో నేడు నేను సర్వలోకుల మార్గమున వెళ్ళుచున్నాను" అని అతడు చెప్పాడు (యెహోషువా 23 : 14). దేవుడు వారికి చేసిన మేళ్ళన్నిటిని అతడు వారికి జ్ఞాపకం చేసాడు. దేవునికి నమ్మకముగా యుండకపోతే వారికి నాశనం సంభవిస్తాదని వారికి అతడు చెప్పాడు (యెహో 23 : 15-16). "కాబట్టి మీరు యెహోవా యందు భయభక్తులు గలవారై ఆయనను నిష్కపటంగా సేవించుడి" యని అతడు వారిని హెచ్చరించాడు (యెహో 24:14).

నీ జీవితంలో ఒక రోజు ఆఖరి రోజని నీకు తెలిస్తే ఆ రోజును ఎట్లు గడుపుతావు? యిది చాల తీవ్రమైనది. ఈ దిగువ సంగతులను ఆలోచించుము :

1. నీ ఆఖరి రోజు ఎప్పుడు వచ్చునో నీకు తెలియదు. మన ఆఖరి దినాన్ని గూర్చి మనలో ఎవరికి తెలియదు. ఆరోజు వస్తాదని మనకు తెలుసు, గాని అది ఎప్పుడువచ్చునో తెలియదు. మన భవిష్యత్తు మనకు తెలియదు. రేపటిని గూర్చిన గ్యారంటీ మనకు యేమిూ లేదు. మన జీవితం కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటిది (యాకోబు 4:14). అందువలననే మనము సర్వ లోకుల మార్గమున పోవు దినం కొరకు సిద్ధపడి యుండాలి (2 కొరింథీ 6:2).

2. నీ ఆఖరి రోజు బహుశా ఈ రోజుకంటె వేరైనదికాదు. నీ జీవితములో ఆఖరి రోజు ఈ రోజువలెనే, మామూలుగానే బహుశా యుండవచ్చును. ఈరోజు ఏమి చేయుచున్నావో, బహుశా ఆ రోజు కూడ అదే చేస్తూ యుండవచ్చును.

3. ఈరోజు నీవు ఎట్లు గడిపావు? యిది అసలైన ప్రశ్న. ఈ రోజును నీవు ఎట్లు గడిపావు, మేలు కొరకా, కీడు కొరకా? యితరులకు సహాయం చేసావా? లేక వారిని గాయపరచావా? వ్యక్తిగతంగా ఆత్మీయంగా అభివృద్ధి జెందడానికి ప్రయత్నించావా? లేక గాలికి కొట్టుకొనుపోవు పొట్టువలె యున్నావా? ఈరోజు దేవుని కొరకు జీవించుటకు ప్రయత్నించావా? లేక ఆయననుండి దూరంగా పోయావా? "ప్రభువా మా జీవితంలో ప్రతి దినము ఆఖరి దినమువలె గడుపుటకు సహాయముచేయుమని" ప్రార్థించుటకు మనం నేర్చుకోవాలి. జయ జీవితంయొక్క నిజ రహస్యమది.

ఈరోజు నీ జీవితంలో ఆఖరి రోజని నీవెరిగి యుంటే నీ జీవితంలో మార్పు అవుసరమని తలంచెదవా? నీ ఆత్మాభివృద్ధి కొరకు దేవుడు నీకు ఈరోజునను గ్రహించాడు. దాన్ని జ్ఞానయుక్తంగా వినియోగించు!

—

—బాబీ డోక్రి.

# చెప్పబడిన దానిని ఇచ్ఛయించక పోవుట
## ( Not Liking What is Said )

యేసు దేవునినుండి వచ్చిన వాడయినను, సత్యాన్నే బోధించినను ఆయన చెప్పిన దానిని చాలమంది ఇష్టపడలేదు. ఒక వడ్రంగి వాని కుమారుడు దేవుని వార్తావాహుడని ఆయన గ్రామస్థులే విశ్వసించలేదు. అందువలన ఆయనను గూర్చి అనేకులు అభ్యంతరపడ్డారు (మత్త 13 : 57). మరి కొందరు దేవుని మెప్పుకంటే మనుష్యుల మెప్పును ఎక్కువ కోరారు. గనుక ఆయనను వెంబడించలేక పోయారు (యోహా 12:42, 43). ఆయన బయెల్జెబూలు శక్తివలన పనిచేయుచున్నాడని ఇంకా కొందరు నిందించారు (మత్త 12:22-30).

యెషయా ప్రవచనాన్ని యేసు ఉద్ఘాటించాడు: "ఈ ప్రజలు కన్నులార చూచి, చెవులార విని హృదయముతో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నా వలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది. వారి చెవులు వినుటకు మందములైనవి, వారు తమ కన్నులు మూసికొని యున్నారు గనుక మీరు వినుట మట్టుకు విందురు గాని గ్రహింపనే గ్రహింపరు, చూచుటమట్టుకు చూతురు గాని యెంత మాత్రము తెలిసికొనరు" (యెషయా 6:9; మత్త 13:15).

క్రీస్తు శిష్యులు ప్రభురాత్రి భోజనాన్ని ఆచరిస్తూ ఆయన శరీర రక్తములను జ్ఞాపకము చేసికొందురని ఆయన చేసిన బోధ కొందరికి ఇష్టమునలేదు. కొందరు శిష్యులు యిది కఠినమైన మాట; యిది ఎవడు వినగలడని చెప్పుకొన్నారు (యోహాను 6:53-65). ఆయన ఇశ్రాయేలు రాజ్యమును తిరిగి నిర్మిస్తాడని, దాని భౌతిక మహిమను పునరుద్ధరిస్తాడని మరికొందరు ఆయనను అపార్థము చేసికొన్నారు (అపో. కా. 1 : 6). ఇంకా కొందరు ఆయనను గూర్చి అసూయ పడ్డారు.

## సత్యం చెప్పుట సులభం కాదు

గనుక సత్యాన్ని చెప్పడం అంత సులభమైన పనికాదు. తన కాలమునాటి ప్రజలు ప్రవక్తలను చంపినవారి కుమారులని యేసు ప్రభువు పలికాడు (మత్త 23:31). "అందుచేత ఇదిగో నేను మీ యొద్దకు ప్రవక్తలను జ్ఞానులను శాస్త్రిలను పంపుచున్నాను, మీరు వారిలో కొందరిని చంపి సిలువ వేయుదురు, కొందరిని మీ సమాజ మందిరములలో కొరడాలతో కొట్టి పట్టణమునుండి పట్టణమునకు తరుముదురు. నీతిమంతుడైన హేబెలు రక్తము మొదలుకొని బలి పీఠమునకును దేవాలయమునకును మధ్య మీరు చంపిన బరకీయ కుమారుడగు జెకర్యా రక్తము వరకు భూమిమీద చిందింపబడిన నీతి మంతుల రక్తమంతయు మీ మీదికి వచ్చును. ఇవన్నియు ఈ తరమువారి మీదికి వచ్చునని మీతో నిశ్చయముగా చెప్పుచు న్నాను. యెరూషలేమా, యెరూషలేమా ప్రవక్తలను చంపుచును. నీ యొద్దకు పంపబడిన వారిని రాళ్ళతో కొట్టుచును ఉండుదానా, కోడి తన పిల్లలను రెక్కల క్రింద కేలాగు చేర్చుకొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరు ఒల్లక పోతిరి. ఇదిగో మీ యిల్లు మీకు విడువబడియున్నది. ఇది మొదలుకొని ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడుగాకని మీరు చెప్పువరకు నన్ను చూడరని మీతో చెప్పుచున్నాను" (మత్త 23:34-39).

## హింసలు పొందవచ్చు

యేసు ప్రభువు చివరకు సిలువ వేయబడ్డాడని మనమెరుగు దుము. ఏలయనగా ఆనాటి ప్రజలు వారి మత గురువులు ఆయన బోధను నిరాకరించారు. యోహాను తప్ప మిగిలిన అపొస్తలు లందరు, మరియు అసంఖ్యాకులైన క్రైస్తవులు హతసాక్షులయ్యారు.

మన మెరుగని అనేక సంగతులు బహుళ జరుగుచున్నాయి. ప్రభువును ఆయన వాక్యాన్ని ఎదురాడేవారు బహిరంగముగా తమ వ్యతిరేకతను చూపుటలేదు. అయితే ఈ వ్యతిరేకత బహుళ భయంకరమైనది, మోసకరమైనది. అనేకులు దేవుని వాక్యాన్ని మానివేసి మానవకల్పిత బోధలను వెంబడించుచున్నారు. ప్రభువు చెప్పిన ప్రతి దానిని మార్చివేసి దానినే ఆమోద యోగ్యముగా చేసేసారు. అట్టి వారు దేవుని న్యాయతీర్పును తప్పించుకొందురా? (1 పేతు 4:17; 18). "నన్ను నిరాకరించి నా మాటను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు, నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పుతీర్చును" అని యేసు చెప్పారు. (యోహాను 12:48).

## సత్యం సత్యమే

కొన్నిసార్లు మన సహోదరులే తమ బాధ్యతలను గూర్చి జ్ఞాపకం చేయడం యిష్టపడరు. కొందరు వ్యభిచారం, త్రాగుడు మొదలగు అంశములను గూర్చి బోధిస్తే ఇష్టపడరు. అయితే కొందరికి యిష్టమయినా కష్టమయినా సత్యము సత్యమే. మనం దేవునితోనైనా యుంటాము లేదా ఆయనకు వ్యతిరేకముగా యుంటాము. (మత్త 22:32). అయితే మనం విశ్వాసులం లేదా అపనమ్మకస్థులం. ఎవడును ఇద్దరు యజమానులకు సేవ చేయలేడని యేసు చెప్పాడు (మత్త 6:24). "నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు?" అని కూడ ఆయన అన్నారు (లూకా 6:46).

—జె.సి. ఛోట్.

## సత్యవాణి ద్వాదశ జయంతి

సీ॥ దేవుని వాక్యము - దినదినం వినులాగు
దివ్యమహాబోధను - దీటుగాను
బోధించి నేర్పించి - భూరిబై బిలునుండి
అరమరలేకుండ - అందజేసి,
రక్షణతో ప్రవను - రాజితముగజూపి
సత్యవాణిని మాకు - సంతసముగ
సరియైన వేళకు - చక్కాగ వినిపించి
దిటముగ సత్యాన్ని - దెల్పినావు
తే. గీ. ద్వాదశవర్షాలు ధరనిండె - తరచిజూడ
దైవదీవెన నిరతము - దనరునట్లు
నిచ్చి నినుగాచు దేవుడు - నిండుగాను
గురుతురంబుగ జాషువ - గూటమయ్య॥

—చార్లెస్ పి. బెన్నో, విశాఖపట్నం.

---

## జీవనగమనం

చీకటి ఆకాశాన్ని చీల్చుకుని సూర్యుడుదయిస్తే; లోకానికి
చైతన్యమొస్తూంది...! చీకటి బ్రతుకుల్లో-
క్రీస్తు సువార్త ప్రభవిస్తే; పావన జీవనమొస్తుంది!
మారిన మనిషి హృదయంలో విశ్వాసం నిరీక్షణ ప్రేమనిలిస్తే;
పాపాంధకారం పారిపోతూంది! పరిచర్య ప్రార్థన ప్రబోధాలతో
ప్రభువునే మహిమపరుస్తూంటే; పరలోకమే చేరువవుతుంది!

(1 పేతురు 2:9;)

—యస్. జె. మేడిది, కొణితివాడ.

# మన ఆది తల్లియైన హవ్వ

దేవుడు ఆకాశమును, భూమిని, వాటిలోని సమస్తమును అనగా సమస్త సృష్టిని చేసిన తరువాత ఆయన తన స్వరూపమందు నరుని సృజించి సమస్త జీవరాసులకంటె ఉన్నతమైన భావాలను, లక్షణములను, జ్ఞానమును ఆ నరుని కనుగ్రహించెను. ఆ తరువాత సృష్టికర్తయైనటువంటి ఆ పరమవైద్యుడు గాఢ నిద్రను ఆ నరునికి కలుగజేయుటద్వారా మత్తు కలుగజేసి మొట్టమొదటి శస్త్ర చికిత్సను జరిగించి తన ప్రక్కటెముకను తీసి ఒక స్త్రీనిగా నిర్మించెను. ఏదెను తోటలో నున్న నరుని యొద్దకు ఈ స్త్రీని తీసికొనివచ్చి ఆ పరమ దేవుడు మొట్టమొదటి వివాహమును జరిగించి ఈ స్త్రీ పురుషులను జతపరచెను. ఈ పురుషుడు, ఈ స్త్రీ మన ఆది తల్లిదండ్రులైనటువంటి ఆదాము హవ్వలు. హవ్వయొక్క బాహ్యస్వరూపమును గూర్చి మనకు యేమియు తెలియదు గాని సమస్త సృష్టిని ఎంతో సౌందర్యముగ సృష్టించిన దేవుని హస్తములే హవ్వను కూడ సృష్టించినవి గనుక ఆమె ఎంతో సౌందర్యముగల ముఖమును కలిగియుండెనను కొనుటలో యెట్టి సందేహమును యుండదు. ఆమె ముఖములో అమాయకత్వము, నిష్కపటము కనబడుచూ యుండును. ఇట్టి స్త్రీని దేవుడు ఆదామునొద్దకు తీసికొని వచ్చెను (ఆది కా. 2 : 22-24). దేవుడు మొదటి వివాహమును జరిగించుట మాత్రమే గాక దైవ సహవాసము కలిగి యున్నటువంటి క్రైస్తవ గృహమునకు కూడ ఆయన పునాది వేసెను.

## I దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను

ఆది. కా. 1 : 27.

మానవుడు ఒక చేప లేక కోతి ఆకృతి కలిగియుండి ప్రస్తుతమీ దశను చేరుకొనెనని, మరొక జన్మలో మరొక ఆకృతిని కలిగి యుండ

వచ్చునని భావించుటలో యేమియు అర్థం లేదు. ఎందుకనిన మానవుని దేవుడు సృష్టించినపుడు తన పోలిక చొప్పున సృజించెను. సమస్త జీవరాసులకు లేనట్టి జ్ఞానము, మంచి, చెడ్డల వివేచన, మనస్సు, సుఖ, దుఃఖముల తారతమ్యము, ఇవన్నీ మానవునకు మాత్రమే దేవుడనుగ్రహించెను. ఈ లక్షణములన్నీ దేవుని నుండి మానవుని కనుగ్రహింపబడినవే. అందుకే దావీదుమహారాజు కీర్తనలు 139:14లో ఈ విధంగా అంటున్నాడు: "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగ భయమును, ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి. అందును బట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీ కార్యములు ఆశ్చర్యకరములు. ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది". కాబట్టి మానవుడు దేవుని స్వరూపమందు నిర్మించబడినవాడే గాని యే జంతు స్వరూపమునుండియు కాదు.

## మానవుడు నిత్యము జీవించే వ్యక్తి

దేవుడైన యెహోవా నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను (ఆది 2:7). మరణముద్వారా నరుని శరీరమునకు దానిలోని ఆత్మకు ఎడబాటు కలుగును. శరీరము మట్టితో నిర్మించబడింది గనుక మట్టిలో కలియును. ఆత్మ దేవుని నుండి కలిగినది గనుక అది దేవుని యొద్దకు వెళ్లును. నరుని జీవిత విధానమును బట్టి తీర్పులోనికి వచ్చును. కనుక ఆత్మ మృతము కాదు.

## II దేవుడు మానవుని సమస్త అక్కరలను తీర్చును

దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును (ఫిలిప్పి 4 : 19). తన బిడ్డల యొక్క ప్రతి అవసరమును దేవుడు తీర్చుననుటలో మనకు ఎంత

గొప్ప ఆదరణ యున్నదీ గ్రహించగలము. ఆదాము, హవ్వల ప్రతి అవసరమును దేవుడు తీర్చెను. ఎట్లనగా :

1. దేవుడు వారికొరకు గృహమును యేర్పాటు చేసెను. దేవుడైన యెహోవా తూర్పున ఏదేనులో ఒక తోట వేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను (ఆది 2 : 8).

2. ఒకరి కొకరు సహ వాసులుగయుండుటకు యేర్పాటు చేసెను. మరియు దేవుడైన యెహోవా - నరుడు ఒంటరిగా యుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను (ఆది 2 : 18).

మరియు స్త్రీ పురుషుని కొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు (1 కొరి 11:9). క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు (ఎఫెసీ 5 : 23). ఆదాము చాల సాధుస్వభావముగల వ్యక్తి యని మనము ఒప్పుకోవాలి. ఎందుకంటె ఆది కా. 2:23 లో "నా ఎముకలలో ఎముక, నా మాంసములో మాంసము" అని అంటున్నాడు. దైవస్వభావముగల ప్రతి పురుషుడు ఇట్టి సాధుస్వభావము కలిగి యుండగలడు (ఎఫెసి 5:25-31).

3. మరియు దేవుడైన యెహోవా చూపునకు రమ్యమైనదియు, ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును, ఆ తోట మధ్యను జీవవృక్షమును, మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేలనుండి మొలిపించెను (ఆది 2 : 9). మన ప్రతి శారీరక అక్కరలను దేవుడు తీర్చును.

4. మానవ మనుగడ కత్యంత అవసరమైనటువంటి దైవ సహవాసమును కలిగియుండే గొప్ప ధన్యతను ఆదాము, హవ్వలు కలిగి యున్నారు.

5. దేవుడు వారికి పనిని యేర్పాటు చేసెను. మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకు, దాని కాచుటకును దానిలో ఉంచెను (ఆది 2:15). దీనిని బట్టి మానవుని క్షేమము కొరకు పనిచేయుట అవసరమని దేవుడు భావించెను. బద్ధకము, సోమరితనము అనేక కష్టనష్టాలకు మానవుని లోనుచేయును (1 తిమో 5:13). మీ చేతులతో పనిచేయుట యందును ఆశ కలిగి యుండవలెను (I థెస్స 4:11). ఎవడైనను పనిచేయ నొల్లనియెడల వాడు భోజనము చేయకూడదు (2 థెస్స 3:10). పనిచేయుట అనేది దేవుడిచ్చే గొప్ప దీవెన.

6. దేవుడు వారికి ఒక కట్టడను, విధిని నియమించెను. మరియు దేవుడైన యెహోవా - ఈ తోటలోనున్న ప్రతి వృక్షఫలములను నీవు నిరభ్యంతరముగ తినవచ్చును; అయితే మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగ చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను (ఆది 2:16-17). మంచి, చెడ్డల తారతమ్యమును గ్రహించి ఎంచుకొనుటలో మానవుని వివేచనశక్తి, ఆజ్ఞను గైకొని పాటించుటలో చూపెడి విధేయత - ఇవి మానవుడు తన దైనందిన జీవితములో చూపించనట్లయితే సృష్టించబడిన మిగిలిన జీవరాసులతో సముడుగానే నిర్ణయించబడి యుండును.

## III హవ్వ దేవుని ఆజ్ఞను అతిక్రమించి సాతానుకు లోబడింది

ఈ సాతాను యోబు 1:7; (1 పేతురు 5:8) లో వ్రాయబడినట్టు భూమిమీద ఇటు అటు తిరుగులాడుచు అందులో సంచరించుచున్న వ్యక్తి. ఈ సాతాను రెండు విషయముల ద్వారా హవ్వను లోబరచుకొన్నది.

1. ఇది నిజమా! ఈ తోట చెట్లలో దేనిఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా! (ఆది 3:1). ఆజ్ఞను అతిక్రమించుటలో గల అనర్థమును గూర్చి అది హవ్వకు చెప్పలేదు గాని ఆజ్ఞను అతిక్రమించుటలో ఆనందము గలదని హవ్వను మోసగించెను. ఈ దినములలో కూడ అనేకమంది ఈ విధంగానే సాతానుకు దాసులగుచున్నారు.

2. హవ్వచే దైవాజ్ఞను అతిక్రమింపచేయుటకు సాతాను ఎన్నో ప్రేరణలను హవ్వకు కలిగించింది. హవ్వ సాతాను మాటలు విన్నది (ఆది. కా. 3:4). నిషేధించిన ఫలమును తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను (ఆది. కా. 3 : 6). ఆజ్ఞను అతిక్రమించుట ద్వారా పాపము చేసెను (3:6). తన భర్త పాపము చేయుటకు కూడ కారకురాలయ్యెను (3:6). తాను పాపము చేసి మరి యొకరిని నిందించుచున్నది (3:13). శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము లనెడి ద్వారా హవ్వను సాతాను లోపరుచుకొనెను (యోహాను 2:15-17).

## IV ఆదాము హవ్వల యొక్క పాప ఫలితము :

1. ఏదేను తోట నుండి వారు పంపివేయబడ్డారు (ఆది. కా. 3:22-24).

2. వేదనతో పిల్లలను కందువు (3 : 16). "మీరు ఫలించి, అభివృద్ధి పొంది, విస్తరించి, భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి" అని దేవుడు వారిని దీవించినప్పటికిని పాపము వారికి దుఃఖమును, బాధను కలుగచేసెను.

3. నీని నిమిత్తము నేల శపింపబడి యున్నది. అది ముండ్ల తుప్పలను, గచ్చ పొదలను నీకు మొలిపించును (ఆది 3:17, 18).

4. నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు (ఆది. కా. 3:19). ఏదేను తోటను సేద్యము చేయుటకు దేవుడు ఆదామును పంపి వేసెను. కాని పాపము వలన ఆపని చిక్కులి భారమాయెను.

5. మరణము (ఆది. కా. 3:19). నేలనుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నయిపోదువు. శారీరకమైన మరణము ఆదాము, హవ్వల పాప ఫలితంగా మానవాళికి కలిగింది. దైవ సహవాసము కలిగిన వ్యక్తి శారీరకంగా మరణించినప్పటికిని ఆత్మ దేవుని చెంత నిత్యము జీవించుచుండును (యెహెజ్కేలు 18 : 20). పాపము చేయువాడే మరణము నొందును. ఈ మరణము ఆత్మీయ మరణమే.

## V జీవితములో గల సమస్యలు :

1. పుట్టుక (ఆది. కా. 4:1) : యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించు కొన్నాననెను. కయీను పుట్టుక ఆదాము హవ్వలకు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించియుండవచ్చు. మొదటి శిశువు కయీను, ఒక క్రొత్త జీవి లోకములో జన్మించుట యనేది ఎంత ఆశ్చర్యకరమైన విషయము. ఇది దైవ కార్యమే గదా. మానవ జ్ఞానము వలన యిది జరుగదు గదా.

2. పాపము వలన వచ్చు జీతము మరణము. ఈ మరణము యొక్క అనుభూతిని మొదటిగ పొందిన వారు కూడ ఆదాము హవ్వాలే (ఆది.కా. 4:8). అసూయ చేత నిండినవాడై కయీను తన తమ్ముడైన హెబెలును చంపెను. ఈ మరణమును బట్టి దేవుని ఆజ్ఞను అతిక్రమించుటలో ఎంత విషాద మున్నదో ఆదాము హవ్వలు అనుభూతిని పొంది యున్నారు. ఇది వారి పాప ఫలితమే.

3. పాపము ఎల్లప్పుడు దుఃఖమును, భయమును కలిగించునని ఆదాము హవ్వలు తెలిసికొన్నారు (ఆది.కా. 3:10). భయపడి దాగుకొన్నానని ఆదాము చెప్పుచున్నాడు (కీర్తనలు 51:3, 73:19, 38:38). దేవుని ఆజ్ఞలు గైకొనుటలో ఆనందమున్నది. వాటిని అతిక్రమించుటలో దుఃఖమున్నది.

## VI విమోచనను గూర్చిన దేవుని వాగ్దానము :

1. స్త్రీ ద్వారా లోకము లోనికి పాపము ప్రవేశించింది. స్త్రీ గర్భము నుండి రక్షకుడు, విమోచకు డుద్భవించెను. సాతానుకును, మానవజాతికిని దేవుడు వైరము కలుగజేసెను (ఆది. కా. 3 : 15). స్త్రీ గర్భమునుండి జన్మించిన యేసుక్రీస్తు సాతాను క్రియలను బట్టి నలుగగొట్టబడి శారీరకమైన మరణమును పొందెను. మరణమును జయించి సమాధినుండి లేచుట ద్వారా దాని తలను చితుక గొట్టెను. రక్షణ సంకల్పమును నెరవేర్చెను. తన ఆజ్ఞలను గైకొను వారి విమోచనకు కారకుడయ్యెను.

2. సృష్టిక్రమము, పాపము, విమోచన - ఇవి బైబిల్ చరిత్ర. ఇది యొక ప్రేమగాథ. దేవుని ప్రేమ. ఆదాము బిడ్డల యెడల దేవునికి గల ఔన్నత్యం ప్రేమగాథ. ఏదెను తోటలో కోల్పోయిన జీవ వృక్ష ఫలములను దేవుడు పరలోకములో తన బిడ్డలైన వారికిస్తాడు (ప్రకటన 2:7). మరణము, దుఃఖము, ఏడ్పుయివను వారికుండదు. దేవుడు తానే వారి దేవుడై యుండి వారికి తోడై యుండును (ప్రకటన 21:3-4).

—L. బెత్ హాబ్స్

(From : "Daughters of Eve").

కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్

నిర్వహించు చున్న

# బైబిల్ సెమినార్

**1989** డిశంబరు **9** నుండి **15** వరకు

ప్రసంగీకులు : Bro. పెర్రి బి. కోతమ్
టెక్సాస్, U.S.A.
Bro. J.C. బెయిలీ &
బిల్ పేక్స్టన్‌గార్లు
కూడ పాల్గొనెదరు.

స్థలం : శ్రీ పైండా చలమయ్య కళ్యాణ
మండపము, దేవాలయం వీధి,
కాకినాడ -1.

దూరమునుండి వచ్చు వారికి స్వల్ప ఖర్చుతో (రోజుకు రూ. 5/- లు మాత్రమే) భోజన వసతి సదుపాయములు కలవు. సంఘ సమేతముగా వచ్చి దైవ వాక్యజ్ఞానం, ఆత్మీయ ఆశీర్వాదం పొందండి. వివరములకు ఈ దిగువ సంప్రదించండి:

Director
KAKINADA SCHOOL OF PREACHING
Seshagiri Rao St. Kakinada - 533 004.
Ph : 74882

**Kakinada School of Preaching**

invites you to a

## BIBLE SEMINAR

At Sri Pynda Chalamayya Kalyana Mandapam,
Temple Street, Kakinada -1.

*Speaker* : **PERRY B. COTHAM,** U.S.A.

*Dates* : **1989 December 9 to 15**

*Every Day* at **10-00 a.m., 3-00 p.m. and 6-30 p.m.**

Come And Bring Your Friends!!

Regd. No. H/KD—45/KD.H.O.

*From*
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

No.

To

..................................................

..................................................

..................................................

..................................................